శ్వేత తెల్లమచ్చలు, పెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. బి. రెడ్డిఅండ్ కో, (రిజిస్టర్డు) "భారత్ రాజమహల్" గోపాలపురం, తూ. గోదావరి.

స్వాతంత్ర్యసౌధనిర్మాణాన్ని పూర్తి చేయడానికి అవకాశం ఇవ్వండి

భోపాల్ లోకాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలప్రచారం

జయపూర్, డిసెంబరు 3

రెండు లక్షలమంది మహాజనం కూడిన బహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ నెహ్రూ ప్రజలు కాంగ్రెసుకే ఎందుకు ఓటు చేయాలో వివరించారు జయపూర్ నగరంలో ఇంత మహా సభ ఇంతకు ముందెన్నడు గాని జరగలేదు.

కాంగ్రెసు ఇంకా నిర్వహించవలసి వున్న పనులు ఏమిటో ప్రజలకు తెలియజెబుతూ, అర్థికంగా సాంఘికంగా దేశాన్ని పటిష్ఠపరిచడం, భారత స్వాతంత్ర్య భవనాన్ని పూర్తి చేయడం ఇంకా కొనసాగించవలసి వున్నదని, అందువల్ల అంతా కాంగ్రెసుకు ఓటుచేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ ఎన్నికల్లో పెద్దఎత్తున పోటీపడడంవల్ల దేశానికి వాటిల్లే నష్టం ఏమిటో కూడా ఆయన ఈ మహా సభలో స్పష్టంచేశారు. దేశంలో వికీర్ణకక్షులు కొన్ని తలలు ఎత్తుతున్నాయి. విభజనశక్తులు కొన్ని తల ఎత్తుతున్నాయి. కాంగ్రెస్ గనుక పెద్దగా పోటీ దేశం జాతిపరమై జాతిపై పోతుంది. మరి ఈ దుష్టశక్తులు అనేక పేర్లతో రంగంమీద అవతరిస్తున్నాయి. ఇవి అన్నీ కాంగ్రెసు ప్రతిపాదిస్తున్న పురోగామి ప్రణాళికలకు విరుద్ధంగా వున్నాయి. అని ఆయన వివరీకరించారు.

కాంగ్రెసు అధ్యక్షులు పండిత నెహ్రూ సమర్థత ఇందిరా గాంధీతో సహా దేశం ఇచ్చటకు వచ్చారు. పంగనేరు విమానాశ్రయంలో రాజస్థాన్ రాజప్రముఖ్ జయపూరు మహారాజా, ముఖ్యమంత్రి జయనారాయణ వ్యాస్, ఇండియా రవాణాశాఖ ఉపమంత్రి రాజ్ బహదూర్. ఇతర రాజస్థాన్ మంత్రులు, ఉద్యోగులు ఆయనకు స్వాగతం ఇచ్చారు. విమానాశ్రయం నుంచి నెహ్రూ విడిదిచేస్తున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి ఇంటికి 8 మైళ్ళ దూరం వుంది. ఈ 8 మైళ్ళ దారి పొడుగునా జనం గుమిగూడి నెహ్రూకు జయజయ ధ్వానాలు చేసారు. కూర్కా నుంచి ఇళ్లకు వస్తున్న విద్యార్థులు తమ కార్లను ఆపి, నెహ్రూకు గౌరవాభివందనాలు చేయగా ఆయన మమకళితహస్తులై, వారి మర్యాదలను స్వీకరించారు

ముఖ్యమైన విషయం

ఆరాత్రి జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన దేశంలో అనేక ప్రజాభివృద్ధి విభాగంగా వుండాలో దాన్ని అంతా తేల్చుతో పలకి వుందన్నారు. దీనిముందు ఎన్నికలు ఎందుకు కోరగావు అని తెలుసుకున్నప్పుడే, ఎన్నికలకు అర్థం ఏమన్నా వుంటుందన్నారు. తూర్పు యూరోప్ దేశాలు స్వాతంత్ర్యం సంపాదించక ముందే ఆలోచించాను. అందుకే కేవలం ప్లానింగు కమిషను అప్పుడు నిర్మాణం చేయటం జరిగింది. ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ప్రభుత్వం కొన్ని పథకాలు, కార్యక్రమాలు అమలు పరిస్తున్నది. ఇవి అన్నీ దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి, అన్నవస్త్రాలను ప్రజలకు లోటు లేకుండా చూడడానికి, కృతనిశ్చయమై వుంది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దాపరించిన కష్టాలు కారణంగా ఇన్ని పనులు ఈ అయిదు సంవత్సరాలలోను సాగి రాకపోయినవి. ఇవిగాక ప్రపంచ సంగ్రామం కారణంగా ఉత్పత్తిలేని కష్టాలు మరికొన్ని వున్నాయి. ఇంకా విషయ మేమిటంటే ఒక్క ప్రభుత్వం తానై ఈ పనులన్నింటిని నిర్వహించడం కష్టం. అందుకు ప్రజల తోడ్పాటుగూడా వుండాలి. ప్రభుత్వాలు ఉన్నాయంటే అని ప్రజలకు ప్రోత్సాహం అన్నా ఇస్తాయి. లేదా కుంటుపడుతాయి. ఈ విషయాలన్నింటిని మీరు తెలుసుకోవలసిన అవసరం వుంది.

ముందు సంగతి

ఈ అయిదు సంవత్సరాలలోను దేశం ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. ఈ అన్నింటిని కడిచి బయటపడటంలో దేశం కొంత ముందుకు సూడాలో యింది. భారత స్వాతంత్ర్యసౌధ నిర్మాణానికి కట్టిన పునాదులు ఈ అయిదు సంవత్సరాల్లోను పడ్డాయి ఇప్పుడు ఇకముందు సంగతి ఏమిటో ఆలోచించుకోవలసి వుంది ఇందులో రెండుపద్ధతులు వున్నాయి ఒకటి వున్నదాన్నంతా వ్యయించి తాత్కాలికంగా ఏదో సాధించినట్లు చూపెట్టడం; రెండు భవిష్యత్తునుగూడా దృష్టిలో వుంచుకొని వ్యవహరించడం చాలాసుందిగా కాలంలో మాట్లాడితే రష్యా జపం చేస్తూవుంటం కన్పిస్తున్నది. అయితే ఎంత కష్టపడితే, ఎంతగా పాటుపడుతుంటే, అది ఇంతవరకు వచ్చిందో దీనిని చెప్పరు. అందువల్ల మన పర్యవేక్షణలను దేశంయొక్క అభివృద్ధికోసం ధారపోయ్యాలి దేశం భాగ్యవంతం అయ్యేటట్లు చూడాలి. మరి దేశం బాగుపడాలంటే వస్తూత్పత్తి అధికం కావాలి. వస్తూత్పత్తి అధికం కావాలంటే, ప్రజలు అధికంగా కష్టపడి పనిచెయ్యాలి.

ప్రాజెక్టులు శాస్త్రీయ వ్యవస్థలు

అనంతరం నెహ్రూ ప్రభుత్వం ప్రాజెక్టుల నిమిత్తం, శాస్త్రీయ పరిశోధన వ్యవస్థల నిమిత్తం ఏ విధంగా ఖర్చు పెడుతున్నదీ వివరించారు. ఇవ్వన్నీ సరిగ్గా పనిచేస్తే దేశం ఇంకా ఎంతో అభివృద్ధిలోకి వచ్చే పాటకాలం లభిస్తుందని స్పష్టం చేశారు. 85 శాతంమంది ప్రజల కష్టనిష్ఠురాలను బాపాలంటే ఎంతో కృషి అవసరమై వుంటుంది. ఈ సమస్య పరిష్కారం కాలేదు, ఆ సమస్య పరిష్కారం కాలేదు అని ఆందోళనలు చేయడం తేలికే. కాని వచ్చిన తిప్పలల్లా ఏమిటంటే, ఆ సమస్య అంతిమ సమస్య పరిష్కారం కాదు. మీకు ఏ ఇబ్బందో సమస్యకంపున్నా వుండవచ్చు. కాని కష్టపడకపోయిన పక్షంలో ఏ సమస్యా పరిష్కారం కాదు. నవదేశంలో సత్వరం పరిష్కారం కావలసివున్న సమస్య ఆర్థిక సమస్య. ఆర్థిక సమానత్వం దేశంలో లేదు. అందువల్ల జమీందారీలను, జాగీర్దారీలను తొలగించవలసిన అవసరాన్ని గూర్చి ఇరవై ఏళ్లుగా కాంగ్రెసు ఆందోళనచేసింది ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాతే వాటిని తొలగించడానికి పూనుకుంది.

సంస్థానాధిపతులు ఎన్నికలు

ఈ మహాసభలో మాట్లాడుతూ నెహ్రూ కొంతమంది సంస్థానాధీపతులు ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబడుతూ వుండడాన్ని గూర్చి కొంతవ్యాఖ్యానం చేసారు. మొదట అయితే వీరు ఇట్లా పాల్గొనడం మంచిది కాదేమోనని ఆయనకు అన్పించింది. కాని తర్వాత ఆలోచించగా ఇదీ ఒకందుకు మంచిదేనని అన్పించిందన్నారు. ఎందుచేతనంటే ఇంతవరకు ప్రజలతో ఎట్టి సంబంధమూ లేకుండా వున్న వీరు, ఇప్పుడు ప్రజలతో సంబంధం పెట్టుకోవడం తద్వారము భేదనివారణకు తోడ్పడగలదని ఆయన భావిస్తున్నారు.

భోపాలు కాంగ్రెస్ కార్యకర్తలకు హితవు

కాంగ్రెస్ సందేశం వాడివాడకు, ఇంటి ఇంటికి చేరవేయడం తమ పనిగా కాంగ్రెస్ కార్యకర్తలు భావించి, పని చేయవలసి వున్నదని నెహ్రూ చేసిన భోపాలులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ ప్రణాళికను ప్రజలకు వివరించి చెప్పడం, ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ కార్యక్రమాలను వివరించడం ఒకపనిగా వుండాలని ప్రతిపక్షాలైన అభ్యర్థులను దూషించడం తగదని, వారి విధానాలను మాత్రం బట్టబయలు చేయడం తగునని హితవు చెప్పారు.

భోపాలు నవాబుగారి కోటులో కాంగ్రెస్ అధ్యక్షులు నగరంలో అన్ని వీధుల్లోను తిరిగారు. కాంగ్రెస్ పతాక ఈ కోట మీద తిల్లగ్రిందులుగా వుండటం చూచి ఒక కాంగ్రెస్ వాదిదాన్ని సరిగ్గా వుంచారు. కాని అప్పుడు దానిమీద తుదిభాగమై వున్న పర్వతల్లగ్రిందులుగా కన్పించింది అందువల్ల ఒకదాన్ని సరిచేయబోతే, మరొక్కటి తల్లగ్రిందులైంది.

హిందూమహాసభను చూసే దోకు వస్తుంది

ఈ నగరంలో జరిగిన బహిరంగసభకు దాదాపు 50 వేల మంది జనం హాజరైనారు. నెహ్రూ ఈ సభలో జన సంఘం, రామరాజ్య పరిషత్తు హిందూ మహాసభ మొదలైన మతి ప్రధాన పక్షాలను తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా హిందూమహాసభను గూర్చి మాట్లాడుతూ దీనిపేరు ఉచ్చరించినప్పుడల్లా నాకు దోకు వస్తుంది. వీరికి గాంధీజీ హత్యలో కొంత ప్రమేయం వుంది భారతీయ సంస్కృతి అని హిందూ సుతిం అని ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చెయ్యాలని వీరు యత్నిస్తున్నారు అని నెహ్రూ అన్నారు.

కాంగ్రెస్ దక్షత

దేశంలో అన్ని సమస్యలను పరిష్కరించే దక్షతగల పార్టీ ఒక్క కాంగ్రెసుపార్టీయేనని, దేశంలో లక్షలాదిగావున్న హింగ్వ సుంను. ముసిం లను, క్రైస్తవులను, సిక్కులను, పార్సీలను సమైక్యపరిచి, అంతా ఏకోదరులై వ్యవహరించే టట్లు చూసినట్ల పక్షా ఒక్క కాంగ్రెసుకే వున్నదనీ, నెహ్రూ నిశ్చయించారు ఈ ఐకమత్యాన్ని బాధించిన అనంతరం ఆర్థిక సమస్యల పరిష్కారానికి నిగవలసి వుందని ఆయన అన్నారు అయితే వీటిని పరిష్కరించడం, సామాన్య జనానికి ఏదో చేస్తే మేలు దాన్ని చేయాలి. దానికి అడ్డం నిలిచే ప్రతిశక్తిని ప్రతిరోధించాలి ఈ ప్రతిరణకు కొంతమంది దెబ్బతింటే దాన్ని గూర్చి ఎవ్వరు ఏమి చెయ్యగల్గింది లేదు అయితే ఈ పార్టీయందు మాకు అభిమానం గనుక దానికి ఓటు చేస్తాం. అన్న భావంగూడా వనికి రాదు. అన్ని పార్టీల కార్యక్రమాలు జాగ్రత్తగా పరిశీలించి, ఏది నచ్చితే, దానికి ఓటు చేయాలి కాబట్టి కాంగ్రెసు సిద్ధాంతాలు, నచ్చితే కాంగ్రెసుకు ఓటుచేయాలి. అని ఆయన అన్నారు.

రు 9 లక్షల ఆస్తి నష్టం

(1-వ పేజీ తరువాయి)

నుంచి 88,276 వరకు పెరిగినవి. 1950 లో ప్రత్యేక తాసిల్ల సంఖ్య 251,798 నుంచి 262,172 వరకు పెరిగినవి. ఇందుకు కారణం తీవ్రంగా కంట్రోళ్ళను ఖచ్చితంగా అమలు చెయ్యడం, మద్య నిషేధాన్ని కూడా అమలు చెయ్యడం కొంతవరకు అవుతుంది.

ఐ. జి. నివేదిక

1950 సం॥ పోలీసు పరిపాలనగూర్చి పోలీసు ఐ. జి తీరిగంగా వ్రాశారు ఆంధ్రదేశంలోని కమ్యునిస్టుల సంతతి దార్శనిక్య చర్యలు మానిన ప్రతివారికి దార్శనిక్యంవల్ల ప్రభుత్వాన్ని కూలద్రోయడమే కమ్యునిస్టుపార్టీవారి ఉద్దేశ్యం అనడానికి ఎవ్వరికీ సందేహం ఉండనవసరం లేదు. రాష్ట్రంలో 168 కమ్యునిస్టు సంఘటనలు జరిగినవి. ఆత్మరక్షణకోసం జరిగిన సంఘర్షణలలో 243 గురు కమ్యునిస్టులు కాల్చబడినారు. కమ్యునిస్టులు అల్లరులు పోలీసులతోనూ 56 మంది ప్రజలను చంపారు. కమ్యునిస్టుల దౌర్జన్యచర్యల్లో 1950 లో రూ 8,79,926-14-0 ల విలువగల ఆస్తినష్టం కల్గింది. దైనా పద్ధతిని మరి తన పనిరం పాగి చాలనిచేత్ర సంఘం ఆజేయించి పండుగ రాష్ట్రీ కమ్యునిస్టులు సంరంభులైనారు. దేశంలోని కొండమాన పరిస్థితులు అందుకు దోహదమైనవి. తెలంగాణా, మధుర, కోయంబత్తూరు జిల్లాల్లో తప్ప, తమిళ జిల్లాల్లో కమ్యునిస్టులు విజృంభించలేక పోయారు. 1950 రెండో భాగంలో కమ్యునిస్టు సంఘటనలు అక్కడ జరగలేదు. తెలంగాణాలో ఫీల్డుపరిస్థితిలో జరిగిన సంఘటనే తప్ప దగింది పోలీసులతో సంఘర్షణలో అగ్రశ్రేణికి చెందిన కమ్యూనిస్టు నాయకులను చంపివేసినందున ఏప్రిల్ నుంచి జిల్లా ప్రశాంతంగా ఉన్నది తీరలేకలో కమ్యునిస్టుపార్టీ దెబ్బ, నాయకత్వం, పని చేసే వాళ్లు లేక బాగా దెబ్బతిన్నది. నిషేధం తీసివేసినప్పటినుంచీ మళ్లీ పుంజుకోజాస్తోంది. అయితే సాయుధ సంఘర్షణపై చేసేయత్నాలేవీ సఫలంగాలేదు. మలబారులో పరిస్థితి బాగా బాగుపడ్డది.

తిరుచిరాపల్లి, తిరునల్వేలి, సేలం, రామనాథపురం జిల్లాల్లో రైల్వేమార్గాల ధ్వంసం చెయ్యడానికి జరిగిన కుట్రలు కనుక్కోబడినవి. తమిళనాడు కమ్యునిస్టు అగ్రనాయకుల కేసులు విచారణలో ఉన్నవి.

హైదరాబాదు, మద్రాసు పోలీసుల సంయుక్త చర్యలవల్ల కృష్ణ, ఉభయ గోదావరీ మండలాల్లో పరిస్థితి కొంత మిందు మించు మామూలుకు వచ్చింది. గుంటూరు, కర్నూలు జిల్లాల్లోని పల్లమరై కొండల్లోను కాల్లు దళాలు పనిచేస్తున్నవి. 1950 డిసెంబరులో మహబూబ్ నగర్ నుంచి ఒక దళం హైదరాబాదు నుంచి నందికొట్కూరు తాలూకాకు తరలివచ్చింది. హైదరాబాద్‌లోఉన్న కొందరు పనులు సంబంధంలోయిన ఈ దళాలు స్వచ్ఛందంగా వ్యవహరిస్తున్నారు. ఈ దళాల సంచారం త్వరలోనే జరుగుతుంది. వారి కదలికలు, పనులపై తీవ్రమైనదృష్టి పారించబడింది

తెలంగాణా సంక్షోభ స్థితిలో ఉన్నంతవరకు పరిహద్దుజిల్లాలో సంతతియూ, అప్రమత్తులయ్యే పోలీసు కాపలా పెట్టవుంచాలి. కమ్యునిస్టు ఉధృతాన్ని అరికట్టడానికి ప్రత్యేక కిబ్బంది ప్రధాన పర్యటనలు తీసుకోబడినవి.

భారత సైనికోపమంత్రి ఎన్నిక అభ్యంతరం

రాజకోట, డిసెంబరు 8. భారత ప్రభుత్వసైనికశాఖ ఉపమంత్రి మేజరు జనరలు హిమతుసింగుగారు ఇండియా పార్లమెంటుకు [ప్రజాసభకు] పోటాపోటీలోని మూలాదు దివిజను నియోజకవర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థిగా నిలువబడిరి. వారికి పోటీగా ఖేదతు సంఘం తరఫున అభ్యర్థిగా పరశురాం దూబాత్ గారు నిలువబడ్డారు. కాని వీరికి ప్రభుత్వికంట్రోలు వ్యవహార సంబంధం ఉన్నదనే కారణంచేత వారి నామినేషను కాగితాన్ని రిటర్నింగు ఆఫీసరు నిరాకరించాడు. హిమతుసింగుగారికి అతిదొక్కటే పోటీదారు. కనుక హిమతుసింగుగారు పోటీలేకుండా ఎన్నుకోబడినట్లుగా ప్రకటించవలసియున్నది కాని పరశురాం గూదర్ గారు హైకోర్టులో నామినేషను దాఖలుచేశారు వీరి పిటిషను డిసెంబరు 14 తేదీని విచారణ చేయడానికి నాయిదా వేశారు.

నిరాయుధీకరణ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

లపై అంతర్జాతీయకంట్రోలు ఏర్పరచడానికి కాని ముందుగా అటమిక్ ఆయుధాలన్నిటిని నిషేధించాలని పోలియోటోరస్ వాదిస్తున్నది నిషేధానికి ముందు అట్టి నిషేధం కాని, నిరాయుధీకరణకాని క్రమంగా అమలుపరిచేటట్లు చూడడానికి తగిన వ్యవస్థ కొలకొల్పాలని పశ్చిమరాజ్యాలు కోరుతున్నవి

వేటి అపరాధం జరిగిన సమాచారం లో అటమిక్ ఆయుధాల నిషేధానికి సంబంధించిన విషయాలన్నిటిపై అరమరికలు లేకుండా చర్చించడం జరిగిందని కెల్వో చెప్పారు.

ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన అంశాలపైకాని, లేక వివాదగ్రస్తమైన అంశాలపైకాని మొదట చర్చించాలని బ్రిటిష్ ప్రతినిధి సెల్వీర్ లాయిడ్ చేసిన ప్రతిపాదనను నిరాకరిస్తూ, ఉపసంఘం పై నిర్ణయానికి వచ్చినది. నేటిచర్చలు ఆశాజనకంగానే ఉన్నవని పశ్చిమరాజ్యాల ప్రతినిధి ఒకరు ప్రకటించారు

నేటి సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి సెల్వీర్ లాయిడ్ ఇలా చెప్పారట:—"ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన ప్రతిపాదనలు ఇవి:—(1) అటమిక్ ఆయుధాలను, సాంప్రదాయకమైన ఆయుధాలను తగ్గించే విషయం పరిశీలించడానికి ఒక సంఘం నియమించడము. (2) ఇప్పటి పరమాణుశక్తి సంఘంలోను, భద్రతా మండలిలోను విద్యత్వం ఉన్న దేశాలతోను, కెనడాతోను ఆ సంఘం ఏర్పరచడము. (3) ఆ సంఘానికి, భద్రతా మండలికి ఉండే సంబంధాలు."

"వివాదగ్రస్తమైన అంశాలు ఇవి:—(1) అటమిక్ ఆయుధాల నిషేధానికి విధించవలసిన షరతులు.

(2) సాంప్రదాయకరమైన ఆయుధాలపై కంట్రోలు విధించి, వాటిని తగ్గించే విధానము.

(3) కంట్రోలుపద్ధతి స్వరూపము.

(4) ఆయా దేశాల సాయుధ బలాలకు, ఆయుధాలకు సంబంధించిన వివరాలను పరీక్షించే పద్ధతి.

నేటి సమావేశంలో అటమిక్ ఆయుధాలను వెంటనే నిషేధించి, తిరువాతి కంట్రోలు ఏర్పరచాలని విషిన్స్కీ ప్రతిపాదించారు. తీర్మానాలు చేయడంతో సరిపెట్టాలా? లేక కంట్రోలు అమలుపరచడానికి తగిన వ్యవస్థను ముందే నెలకొల్పాలా అని అమెరికన్ ప్రతినిధి ప్రశ్నించారు.

సమావేశ భవనంనుండి విషిన్స్కీ చిరునవ్వుతో బయటికివచ్చారు. కాని విలేఖరుల ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇవ్వలేదు. సమాధానం సుదూరమైనదని మీరు ఆశిస్తున్నారా అని విలేఖరులు అడిగగా "చేచిచూద్దాం". అని పోలియట్ విదేశాంగ మంత్రి సమాధానం ఇచ్చాడు.

హైద్రాబాద్ హైకోర్టులో అర్జీ

ప్రత్యర్థుల నామినేషన్లు చెల్లవని శ్రీరామాచారి అభియోగం

హైదరాబాదు, డిసెంబరు 8: బషీరాబాదు రిటర్నింగు ఆఫీసరు పరంగామా, స్వతంత్ర అభ్యర్థులైన కంకరప్ప, కారికృష్ణగార్ల పరంగానూ మాండమస్, పర్మనెంటుగా అజ్ఞాపన ఒకటి జారీచేయవలసిందిగా కోరుతూ సంస్థాన శాసనసభకు చించోలీ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థియైన శ్రీ. రామాచారిగారు హైదరాబాదు హైకోర్టులో ఇవాళ ఒక అర్జీ దాఖలు చేశారు.

ప్రత్యర్థి అభ్యర్థులిద్దరూ నవంబరు 14 వ తేదీనాడు చించోలీ నియోజకవర్గంనుంచి తమ నామినేషను కాగితాలు దాఖలు చేశారని, వాటిని అనధికార రిటర్నింగ్ ఆఫీసరెదుట కాంగ్రెసులో దాఖలు చేసుకొన్నారనీ నామినేషన స్వీకరణకు సంబంధించిన, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 81 సెక్షను మేరకు అప్పటం పేర్కొనబడలేదనీ అర్జీదారుని తరఫున వాదించబడింది.

చైనా సాహిత్యపీఠం

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏర్పరచమని భారత-చైనా సౌహార్ద సంఘం విజ్ఞప్తి

సికిందరాబాదు, డిసెంబరు 8: చైనాభాషా, సాహిత్యాల పోషణాభ్యసనలకు వీలుగా చైనా సంస్కృతి పారమ్పర్యాల పీఠమొకటి యేర్పాటు చేయవలసిందిగా భారతీ-చైనా సౌహార్ద సంఘంవారు ఉస్మానియా విశ్వవిద్యాలయంవారిని కోరారు. చైనా సంస్కృతి రాయబార వర్గంవారు ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు ఈ సంఘం ఇక్కడ ఏర్పాటు చేయబడింది.

WANTED
"WANTED AGENTS FOR Booking Orders for our Silk Sarees For full Samples, Deposit Rs. 5 0 0. Apply to: Parasakthi & Co., Post Box No. 13, Bhavani. (Via) Erode. S. I. Ry.."

డిశంబరు 7
జండా దినం
మాజీ సైనికుల - వారికుటుంబముల
సహాయార్థం
ఉదారంగా విరాళాలివ్వండి

5-వ నమూనా.

[10 (3) మరియు 11-వ విధులు]

మద్రాసు విధాన సభకు బెల్లంకొండ నిర్వాచన క్షేత్రమునుండి ఎన్నిక

చెల్లతగిన నామనిర్దేశముల సూచి

ఎన్నిక నిమిత్తము అభ్యర్థుల అక్షరు సూచి.

క్రమ సంఖ్య	అభ్యర్థి పేరు.	అభ్యర్థియొక్క పైవిలాసము	*అభ్యర్థికి చిహ్నము ఏదైన ఏర్పాటు చేయబడిన పక్షమున అది.
1.	బండారు పందవం	గుంటూరు.	ధాన్యము తూర్చార బట్టు చున్న కర్షకుడు
2.	బొజ్జా ఆదినారాయణరావు	సరసాల	కాకికట్టిన రెండు ఎద్దులు
3	బూతుమూరి పట్టాభిరామారాయణరెడ్డి	తెనపల్లి.	ఒంటె
4	మండిక బాపయ్య చౌదరి	గుంటూరు.	పుష్పము.

మ॥:—† 1. ఓటు చేయుటకు. 7 గంటలనుండి మ॥ 12 గంటలవరకును మ॥ 1 గంటనుండి సా. 5 గంటలకును మధ్య 5-1-52 (తేది లేక తేదీలలో) ప్రత్యేకముగా ప్రకటింపబడు ఓటుచేయుటకు నిర్ణయించబడిన పోలింగు స్టేషనుల/స్థలములో జరుగును.

స్థలము: గుంటూరు
తేది: 1-12-51

కె. కృష్ణమాచారి,
రిటర్నింగు ఆఫీసరు.

* ఈ గడి విధాన పరిషత్తు నిర్వాచన క్షేత్రములోని ఎన్నికయొక్క లేక రాజ్యపరిషత్తులోని స్థానము లేక స్థానములను భర్తీచేయుటకు (ప్రాథమిక ఎన్నికకాని ఇతర) ఎన్నికయొక్క లేక రాజ్యములోని విధాన పరిషత్తుయొక్క స్థానము లేక స్థానములను భర్తీ చేయుటకు ఒక రాజ్యములోని విధానసభ సభ్యులబలని ఎన్నికయొక్క సందర్భములో విడిచిపెట్టబడలేదు.

† ఓట్లు పోస్టల్ బాలటువలన మాత్రము రికార్డుచేయుటకు సందర్భములో ఈ మరాను విడిచిపెట్టబడలేదు.

‡ భర్తీచేయవలసిన స్థానములలో అనుసూచిత జాతులకు లేక అనుసూచిత జనజాతులకు ఒకటి లేక ఎక్కువ ప్రత్యేకించి ఉంచబడిన స్థానములు చేరియుండని విషయములో ఈ మరాను విడిచిపెట్టబడలేదు.

5-వ నమూనా.

[10 (3) మరియు 11 వ విధులు]

మద్రాసు విధాన సభకు సత్తెనపల్లి నిర్వాచన క్షేత్రమునుండి ఎన్నిక

చెల్లతగిన నామనిర్దేశముల సూచి

ఎన్నిక నిమిత్తము అభ్యర్థుల అక్షరు సూచి

క్రమ సంఖ్య	అభ్యర్థి పేరు	అభ్యర్థియొక్క పైవిలాసము	*అభ్యర్థికి చిహ్నము ఏదైన ఏర్పాటు చేయబడిన పక్షమున అది
1.	ఆరె వీరారెడ్డి	దమ్మాలపాడు	కాకికట్టిన రెండు ఎద్దులు
2.	దంగా జాగిరెడ్డి.	కన్నాబారి తోట, గుంటూరు.	[illegible]
3.	కెట్టి అంకమ్మ.	పీరంగిపురం.	[illegible] కొమ్ము రెండు ఆకులు
4	పాతిక మూరి అంతయ్య.	పరసరావుపేట.	[illegible]
5.	తురగా విశ్వేశ్వర శర్మ.	బ్రాడీపేట, గుంటూరు.	ఒంటె
6.	వావిలాల గోపాలకృష్ణయ్య.	పత్తేనపల్లి.	పుష్పము
7.	యర్రగుంటలపాటి శేషగిరిరావు.	పత్తేనపల్లి.	బాణము, అంబు

మ॥:—† 1. ఓటుచేయుట పగలు 7 గంటలనుండి 12 గంటలకును 1 నుండి 5 గంటలకును మధ్య 8—1—1952 తేది ప్రత్యేకముగా ప్రకటింపబడు ఓటుచేయుటకు నిర్ణయించబడిన పోలింగు స్టేషనులలో జరుగును.

స్థలము: గుంటూరు
తేది: 1-12-1951.

కె. కృష్ణమాచారి,
రిటర్నింగు ఆఫీసరు.

* ఈ గడి విధాన పరిషత్తు నిర్వాచన క్షేత్రములోని ఎన్నికయొక్క లేక రాజ్యపరిషత్తులోని స్థానము లేక స్థానములను భర్తీచేయుటకు (ప్రాథమిక ఎన్నికకాని ఇతర) ఎన్నికయొక్క లేక రాజ్యములోని విధాన పరిషత్తుయొక్క స్థానము లేక స్థానములను భర్తీ చేయుటకు ఒక రాజ్యములోని విధానసభ సభ్యులబలని ఎన్నికయొక్క సందర్భములో విడిచిపెట్టబడలేదు.

† ఓట్లు పోస్టల్ బాలటువలన మాత్రము రికార్డుచేయుటకు సందర్భములో ఈ మరాను విడిచిపెట్టబడలేదు.

‡ భర్తీచేయవలసిన స్థానములలో అనుసూచిత జాతులకు లేక అనుసూచిత జనజాతులకు ఒకటి లేక ఎక్కువ ప్రత్యేకించి ఉంచబడిన స్థానములు చేరియుండని విషయములో ఈ మరాను విడిచిపెట్టబడలేదు.

5-వ నమూనా.

[10 (3) మరియు 11 వ విధులు

మద్రాసు విధానసభకు ప్రత్తిపాడు నిర్వాచనక్షేత్రమునుండి ఎన్నిక

చెల్లతగిన నామనిర్దేశముల సూచి

ఎన్నిక నిమిత్తము అభ్యర్థుల అక్షరు సూచి

క్రమ సంఖ్య	అభ్యర్థి పేరు	అభ్యర్థియొక్క పైవిలాసము	*అభ్యర్థికి చిహ్నము ఏదైన ఏర్పాటు చేయబడిన పక్షమున అది.
1.	బండ్లమూడి వెంకటశివయ్య.	వారాకోడూరు.	ధాన్యము తూర్చార బట్టుచున్న కర్షకుడు
2.	గింజుపల్లి బాపయ్య.	ప్రత్తిపాడు.	పుష్పము
3.	మున్నగ శేషయ్య	గారపాడు	[illegible]
4.	తమ్మా కోటమ్మరెడ్డి.	గుంటూరు.	[illegible] రెండు ఎద్దులు
5.	యడ్ల ఆ

ఉ చి త ము

వెంట్రుకలను నలుపుగా చేయు మా మూలిక నెం 501. (రిజిస్టర్డు) వాడిన యెడల ఏరకమైన జుట్టు గూడ నల్లబడి పోవును. ఎల్లప్పుడూ నల్లటి వెంట్రుకలు మాత్రమే పెరుగుచూ నుండును. రాలి పోయెడి జుట్టును ఆపి కాంతివంతముగాను ఉంగరాలు తిరుగునట్లుగాను చేయును. వీసా 1-8 రు 1-15-0 లు ఒకరికి పూర్తి వాడకం 8 వీసాలకు 5/- దీనిని వ్యాప్తిలోనికి తెచ్చుటకు ప్రతి వీసాతోను గట్టి దనమునకు, అందమునకు 15 సంవత్సరముల పూర్వీ యివ్వబడిన ఒక చేతి గడియారము, ఒక న్యూ గోల్డు ఉంగరము ఉచితంగా పంపబడును. ఒకేసారి మూడు వీసాలను తెప్పించుకొనువారికి 6 చేతి గడియారములు, 6 ఉంగరములు చేవలం ఉచితంగా పంపబడును. సుందరముగా లేనిచో ఖరీదు తిరిగి యివ్వబడును.

Sanyasi Ayurvedic Pharmacy
P. B. 95, (A P. M.) Amritsar.

మద్రాసు అఫీసు:
149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు.



Exide
ఎప్పుడైనా ఒక్కటే
నమ్మకమైన స్టార్టింగుకు,
జ్ఞానకాలం మన్నుటకు.
కారులకు, ట్రక్కులకు, బస్సులకు.

దక్షిణ ఇండియా, సంస్థానములకు మెయిన్ ఏజెంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు, బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్.

ప్రతివారికి
బంగాళాదుంప వడ
అంటే మిక్కిలి ఇష్టము

డాల్డాతో తయారుచేయబడినవో

మీ రోజున పదార్థములోక్కయు మరియు తీపి పదార్థముల యొక్కయు (పేడిగానో లేక వల్లగానో తిన్నారో) రుచిని అభివృద్ధిచేయుటకు డాల్డా తప్పకుండ సహాయపడును. మరియు డాల్డా అన్ని విధములైన వంటలకు తగినటువంటిది. అది శుద్ధమైనది, పుష్టికరమైనది. తయారగునపుడు చేతితో ముట్టకొనవలదు మరియు మిమ్మలను చేరనపుడు అది నీలు చేయబడిన డబ్బాలో భద్రముగాను, శుభ్రముగాను ఉంచుము.

ఈ విధముగా సులభముగా చేయవచ్చును:

ఉడుకబెట్టబడిన బంగాళాదుంపలను బాగా తనకేలు తనకలుగా జేసి వాటిని కాల్చిన మిశ్రమములోనికి వాటిని మూసి వేయండి. తరువాత వాటిని బంగాళాదుంప మిశ్రమములోనికి వాటిని మూసి వేయండి. తరువాత చదునైన అంతంవరకు జేసి అంతర్భాగము సరిసమానముగా గోధుమ వర్ణము వచ్చేంతవరకు ఒక మూకుడులో వేడి డాల్డాలో వేయండి.

దీనిని తప్పిపోకండి:
ఇంగ్లీషులో క్రొత్తదాన్నంతట వ్రాసిన పుస్తకము — రిక్రియేషన్ గూడినది — అర్థ వేసవి — ఎనిమిది పేజీలు — 300 అతిథి ఇండియా మరియు యూరోపియన్ వంటవర్తులు — ఆరోగ్యము, పరిశుభ్రత మరియు వంటగృహములు గురించి సూచనలు — ఒక రూపాయి మాత్రమే. పోస్టేజి ఎనిమిది అణాలు.
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్టుబాక్స్ నంబర్ 333, బొంబాయి 1

HVM. 150-X30 TL

ఎన్నికల నిమిత్తం ఉద్యోగులకు ప్రత్యేకాధికారాలు

ఇండ్లు బండ్లు మున్నగునవి స్వాధీనం చేసుకోవచ్చు

మదరాసు, డిసెంబరు 4: ఎన్నికల పనుల నిమిత్తం అవసరమైన యిండ్లు బండ్లు పాత్రిసామానులు మున్నగు వాటిని స్వాధీనం చేసుకొనే అధికారం ఆయా సందర్భానుసారంగా జిల్లాకలెక్టరులకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లకు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్లకు తహసీల్దారు డిప్యూటీ తహసీల్దారులకు సంక్రమింపచేస్తూ గవర్నరు ఉత్తరువు జారీ చేసియున్నారు.

పోలింగ్ స్టేషన్లు

నగరంలోని వివిధ నియోజక వర్గాలలో నెలకొల్పిన పోలింగు కేంద్రాల పట్టికను కిటర్నింగు ఆఫీసరు ఉరోజున ప్రచురించారు.

పట్టభద్రుల నియోజకవర్గం: ఓటర్లుగా చేరువారికి గడువు

ఆంధ్రరాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తు కార్యదర్శి పల్లెకొండి రంగయ్యగారిలా తెలుపుతున్నారు. పట్టభద్రుల నియోజక వర్గమునకు ప్రావ్యవిరుదములు కలవారికి కూడ వోటింగు హక్కు కలదు. ఇంతకుముందు వోటరుగా చేరియుండనివారు, పేంటనే సమీపమునగల తాలూకా ఆఫీసునకు వెళ్లి నిర్మితమైన ఫారము పడిగి పుచ్చుకొని పూర్తిచేసి డిసెంబరు 15 వ తేదీ లోపల మదరాసు కలెక్టరుగారికి పంపుకొనవలెను. దీనికి సంబంధించిన నియమములు 30-11-51 తేదిగల గెజెటులో (రెండవపార్టు-1595-96-97 పుటలు) ప్రకటింపబడి యున్నవి. ప్రాచ్యవిరుదములు కలవారందరు ఈ విషయమును గమనింతురు గాక.

బందరులో 'ఎధీనియం' పునరుద్ధరణ

బందరు, నవంబరు 26: కొంతకాలముగా వినుకపట్టిన 'ఎధీనియం' (విజ్ఞాన సంబంధమయిన పరిషత్తు) పునరుద్ధరించుటకు నిన్న సాయంకాలము పురమందిరము లో శ్రీనిటాబాలకృష్ణ శాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన సభలో నిర్ణయింపబడినది. అనంతరం శ్రీ ఎ. ముత్తు అయ్యరగారి అధ్యక్షతను జరిగినసభలో శ్రీనందివాడ కృష్ణమూర్తి శ్రీభాగవతుల లక్ష్మణరావుగార్లు కేంద్ర ప్లానింగు కమిషన్ రిపోర్టును గూర్చి సవిమర్శకంగా చర్చించారు (స్వ వి)

విశ్వరాజ్యసమితి, ఆగ్నేయాసియా ప్రాంతీయ ఉపాధ్యాయసంఘ ప్రతినిధులకు భారత రిపబ్లిక్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఇటీవల విందు చేశారు.

ఢిల్లీ, విశ్వవిద్యాలయ హ్యూతకోత్సవంలో ఇటీవల అల్లాడి కృష్ణస్వామిగారికి, అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ గౌరవ డిగ్రీ ప్రదానించినప్పటి చిత్రం.

ఇంగ్లండు భారతదేశాలమధ్య జరిగిన విమానయాన ఒప్పందంపై ఈ నెల 1 వ తేదీనాడు ఢిల్లీలో ఆయా ప్రభుత్వాల తరఫున సంతకం చేస్తున్న సర్ ఆర్చిబాల్డు సై, రాజకుమారి అమృతకౌర్ గార్లు.

దక్షిణాఫ్రికా జాతి వివక్షతశాసనం

ప్రతిఘటించుటకు భారతీయుల నిర్ణయం

డర్బాను, డిసెంబరు 2: బ్రిటిష్ దక్షిణాఫ్రికాలోని డర్బాను నగరమునకు శివారుగానున్న సైడెన్హాంలో నివసించే భారతీయులందరు కేజోక్ పెద్ద సభచేసి యీ క్రిందిరీతిగా ఒక తీర్మానం చేశారు. "సైడెన్హాంలోని మా స్వగృహోపవనములను మేము రక్షించుకొనుటకు స్థిరసంకల్పులమై యున్నామని ప్రమాణం చేస్తున్నాము. మమ్ములను డర్బాను నగర ప్రాంతంలో నుంచి వెళ్లగొట్టడానికి చేయబడుతున్న దుష్టంత్రములను మేము ప్రతిఘటిస్తాము. ఆఫ్రికా జాతివారితోను ఇతర రంగుజాతి వారితోను కలిసి జాతివర్గముల ప్రత్యేక నివాస ప్రదేశముల నిర్ణయ చట్టమును అమలుజరుగనీయకుండా ప్రతిఘటిస్తాం" జాతివర్గ ప్రాంతముల చట్టము అనుసరించి డర్బాను సిటీకౌన్సిలు వారిచే ప్రవేశపెట్టబడి నియమింపబడింది. ఈ చట్టం ప్రకారంగా ఆయా రంగుజాతులవారికి నివాస ప్రదేశములుగా వేర్వేరు ప్రాంతాలు నిర్ణయింపబడతాయి. అట్టి ప్రాంతాలు నిర్ణయించుటకు ఈ కమిటీ ఏర్పడింది.

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు ప్రెసిడెంటయిన డా॥ యూసఫ్, యం. బోమాగాను యీ తీర్మానాన్ని ప్రశంసిస్తూ యిలా అన్నారు. ద. ఆఫ్రికా భారతీయులు తమ ఆస్తులను అమ్ముటకు నిరాకరించవలెను. అలా నిరాకరిస్తే ఈ ప్రదేశ నిర్ణయ పద్ధతి పాడ్యపడదు.

సెటాలు ఇండియను కాంగ్రెసు ప్రెసిడెంటయిన డా॥ యల్. యం. నాయకరుగారు యిలా అన్నారు. డర్బాను నగరంలో ఉన్న 1,40,00 భారతీయులను డర్బానుకు వెలుపల ఒక గూడెంలో నివసించేటట్లు చేయాలని ప్రయత్నిస్తున్నారు. కూలిజనంలోనున్న ఇదటి భారతీయుల బందరిని పరిగణించి ఆ ప్రాంతంలో కూలీలు లాగ వచ్చే భారతీయులందరూ నివసించవలసినదని అంటారు.

బి. అండ్ సి మిల్లులో మ్మె

మదరాసు, డిసెంబరు 3: బి. అండ్ సి. మిల్లులో మొన్న జరిగిన అల్లరి సంఘటనల సందర్భమున పోలీసులు అధికారులు అనే కార్మికుణ్ణి అరెస్టు చేసియున్నారు. మిల్లు ప్రాంతంలో పరిస్థితి ప్రశాంతంగానుంది.

ముస్లింలీగ్ ఉంటమే దేశానికి మంచిదట

నెహ్రూ విమర్శలపై రాష్ట్రీయ లీగునాయకుల ప్రకటన

మదరాసు, డిసెంబరు 3: "ముస్లిం జాతికి ఒక సంఘం అంటూ వుండటం అవసరం, సహజం కూడాను. దేశ క్షేమం పరంగా చూచినా కూడా ఇటువంటి రాజకీయసంఘానికి అస్తిత్వం వుండవలసిన అగత్యం వుందని" ముస్లిం లీగు కేంద్ర పార్లమెంటరీబోర్డు ఉపసంఘంవారు ఉద్ఘాటించారు.

నిన్న సాయంత్రం మహమ్మద్ ఇస్మయిల్ అధ్యక్షతను సమావేశమైన ఉపసంఘం రాజకీయరంగంలో మతి ప్రాతిపదిక సంస్థలు వుండకూడదంటూ పండిట్ నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయానికి సమాధానం ఇచ్చింది.

సమాధానంలో ఇంకా ఇలా వుంది: రాజ్యాంగం అల్పసంఖ్యాకులకు కొన్ని హక్కులను ప్రసాదించింది. రాజ్యాంగంద్వారా సంక్రమించిన హక్కులు సక్రమంగా అమలు జరుగుతున్నదీ లేదీ తెలుసుకొనుటకు అల్పసంఖ్యాకవర్గాల సంఘాలు వుండుట అవసరం. ముస్లింలీగుకు సూర్చి నెహ్రూ ప్రకటించిన భావాలు వింతిల్లోకల్లా వింతగా వున్నాయి. కొంతమందిని ఇక్కడి పదవి లీగు మూటముల్లె కట్టుకొని వెళ్లిపోయిందని నెహ్రూ అన్నారు. లీగు వెళ్లలేదు. కాంగ్రెసూ వెళ్లలేదు. ఎక్కడివారు అక్కడే వున్నారు. అదీగాక స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఎక్కడవున్నా ప్రజలందరికీ సమాన అధికారాలు సమాజహక్కులు వాక్ స్వాతంత్ర్యం, సంఘటనాస్వేచ్ఛ వుంటాయని హామీ ఇచ్చారు. ఈ వాక్ స్వాతంత్ర్యాన్ని, సంఘటనాస్వేచ్ఛను అల్పసంఖ్యాకులు ముస్లిం లీగుద్వారా అమలు జరుపుకుంటున్నారు. మెజారిటీ వర్గాల మతిసంస్థలతో ముస్లింలీగును పోల్చుట న్యాయం కాదు. మైనారిటీల విషయం వేరు-దేశానికి సేవచేయు ఉద్దేశ్యంతో లీగు ఎన్నికల్లో పాల్గొనుటకు తీర్మానించిందని అన్నారు.

మదరాసు, డిసెంబరు 3: శాంబరం తుయాప్పతిలో ప్రపంచయూనివర్సిటీ విద్యార్థులసంస్థ సహాయంతో రు. 50000 వ్యయంతో నిర్మాణమైయున్న కొత్తవార్డును ఇండియా ప్రభుత్వ ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ గారు రాబోవు ఆదివారం తెరుస్తారు. ఈ వార్డులో 20 రోగులకు సర్దుబాటున్నాయి.

హైదరాబాదు అభివృద్ధి పథకం

అయిదేళ్ళలో రు. 65 కోట్ల ఖర్చుకుప్లానింగ్ బోర్డుఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 3: సంస్థానాభివృద్ధికై సిద్ధపరుచబడిన, 65 కోట్ల రూపాల ఒక పంచవర్ష ప్రణాళికను సంస్థాన ప్లానింగు బోర్డువారు నేటిదినం ఆమోదించారు. వివిధ ఉపసంఘాల వారా పంపించిన నివేదికలనుగూడ బోర్డువారు పూర్వదృష్టితో పరిశీలించారు. ఈ పథకంమేరకు ఒక్కసారిగా కాకుండా విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు మాత్రమే రూ. 51.59 కోట్లు వెచ్చించబడుతుంది.

నగర వార్తలు

రైలుమార్గం లడ్డికడ్డీలు తొలగింపబడినవి

మదరాసు, డిసెంబరు 3 దక్షిణ రైల్వేలో 'అర్కోణం రేణిగుంట రైలు మార్గాన తిరుకుడు-పూడి రైల్వేస్టేషనుల మధ్య పట్టాలను బిగించే అడ్డకడ్డీలు 10 తొలగింపబడి యుండినపంగతి తెలిసింది. ఈ విషయం సకాలంలో తెలిసి రైలుమార్గం మరామతుకు అవసరమైన ధైర్య గైకొనబడింది. ఈ విషయమై విద్రోహచర్య సందేహింప బడలేదు.

మాజీ సైనికుల పతాక దినోత్సవం

మదరాసు, డిసెంబరు 3: మాజీ సైనికులలో కొందరకు యింకాజీవనోపాధి లేక అగచాట్లు పడుతున్నారని వారు యుద్ధంలో చేసినసేవకు కృతజ్ఞత తెలిపేందుకు ప్రజలు వారికి సహాయపడడం అవసరమని తెలుపుతూ డిసెంబరు 7 వ తేదిని నగరంలో పతాక పట్టణాలలోను గ్రామాలలో పయనించుచుపబడే మాజీసైనికుల పతాకదినోత్సవం వారు ప్రజలు విరాళములిచ్చి సహాయపడవలసిందని గవర్నరుగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

నాలుగు రోజులక్రిందట 25 ఏండ్ల వయస్సుకలిగిన ఒక యువకుని మృతి దేహం హైరోడు బీచిలో ఒడ్డుకు కొట్టుకొని వచ్చినది. పోలీసులు దర్యాప్తుచేయగా అతడు పచేరిలో ఇంజనీరింగు చదువుకుంటున్న విద్యార్థి అని, ఆఖరివిడాది పరీక్షలో తప్పిన కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని తేలినది.

నిన్న కుచేరా ఆ వ్యక్తి రైలులో ఒక ప్రయాణికుని మూటలు దొంగిలించి పారిపోతూ ఉండగా పోలీసులు పట్టుకుని నిర్బంధంలో ఉంచారు.

పట్టాభిరాముల్ వద్ద నిమ్మవచేరిలో మారి (22) అనే వ్యక్తిని నిన్న పోలీసులు అరెస్టుచేశారు. రైలు పెలలోని డైనమోబెల్టులు రెండు అతనివద్ద దొరికినవి. నవంబరు 28 వ ఇట్టి నేరంపైనే అరెస్టు చేయబడిన అదుగురితో ఈతనికి సంబంధ మున్నదట.

పాకిస్తాన్ మాజీప్రధాని లియాకత్ అలీఖాన్ మృతికి పాకిస్థాన్ తెలియచేస్తు పిటీ కౌన్సిలర్ కౌన్సిల్ లోకడ ఒకతీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని కృతజ్ఞత తెలియపరుస్తూ పాకిస్థానీక ప్రధాని ఖ్వాజా నజీముద్దీన్ నగర మేయరుకు ఒక లేఖ పంపారు.

రేడియో

డిసెంబరు 6 గురువారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8 ఆంగ్లమునవా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము పేరొందిన కల్పదముంతి తిరుమల రాయ శర్మ మహమ్మద్ ప్రసంగం 1 మద్రాసు (బి) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు పదితిర పౌరశాస్త్రకత సింధు పదితిరము ప్రసంగం శ్రీ. వి సుందరరావు అంతరాంతరముల పలసలు ఉత్తర ఆసియా ప్రసంగం వి. సీతారామ కృష్ణయ్య పాఠశాలా దినచర్య 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు జనిత సంపద పీ పము ప్రసంగం ఎం. వి. సుబ్రహ్మణ్యం ప్రశ్నలు జవాబులు విర్వహణ ఎం వి పేతు రామారావు ఆట పాటలు విర్వహణ సిస్టర్ ఎం. మెస్సీమా.

సా॥ 5-30 టి. కె యశోదాదేవి 5-50 చిలకెల అప్పయ్య 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) పి. జగేశ్వరరావు 6-30 గ్రామస్థుల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి రచన విర్వహణ శ్రీ. గురుమూర్తి చేరిపనపే గారి ఆధ్యాత్మ కీర్తన విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి సై. పదిభూషణాచారి 7-30 సంగీతకచేరీ 45 పిల్లల్యాదలం నాటక రచన అదివి బాపిరాజు 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8-30 టి. కె యశోదాదేవి 9 ఆంగ్లమున వా॥ 9 15 గీతావళి సై పదిభూషణాచారి 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 టి. ఎస్. కల్యాణం 8 ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహాభారతంలోని శాంతాయ కిరీటముగ గీతిక రచన శ్రీ శ్రీ రాయకులశకుడు ప్రసంగం రాయని కృష్ణకుమారి వయోలిన్ వాద్యసంగీతం వాత్సల్యము నాటక రచన గోపీచంద్ 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 వీణా సంగీతం (బి) 2-10 (బి) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (బి).

సా॥ 5-30 ఎస్. నారాయణస్వామిపై వాద్యస్వరం 6 ఆంగ్లమున వా॥ 6-20 రాజలక్ష్మి సంతానం 7 క్లారినెట్ విలయ విద్వాంసుడు 7-30 తమిళమున ప్రసంగం 7-45 రాగం తానం పల్లవి 8-15 టి. ఎస్ నారాయణస్వామి 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున పలనచిత్ర సమీక్ష 9.30 (బి) వరె 10 పాశ్చాత్య సంగీతం (బి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 టి/ కె. వర్డ్ మ్యూజ్ (బి) 7-30 (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 వీణా సంగీతం (బి) 1-50 తెలుగున వా॥ 2 పిల్లలు విలయ విద్వాంసుడు 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 (ఎ) వరె 6-20 రికార్డు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 భారత గతకళాకృతులు మహావీరాచార్య ప్రసంగం 7.45 గీతమంజరి (బి) 8 తెలుగేతర జానపద గేయాలు 8.15 (ఎ) వరె 9-30 ఎం కృష్ణమూర్తి 10 వీణా సాలిలు (బి) 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలలో వేద కార్యక్రమ సమీక్ష 7-20 ఎస్. భారతీదేవి వీణ 7-50 రికార్డులు 8 ఆంగ్లమున వా॥ 8 15 మహమ్మద్ యూసఫ్ పాటి 8.35 రోజన్ అలీ

మ॥ 12-30 ఉమియా దాదే (బి) 1 స్త్రీ సంసార్ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5 30 జాలిపోదం కవల ఆక్కయ్య ఎం. కాశేశ్వరి ప్రశ్నలు జవాబులు సవ్వి పుష్పలత బాంగోస్టి పిల్లల రచనలు 6 ఆంగ్లమున వా॥ 6 10 పాపికి ప్రకటనలు 6 20 శాస్త్రీయ సంగీతం 6.45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 8-15 గ్రామస్థుల కార్యక్రమం 8.15 ఉర్దూలో ప్రసంగ జారాసమీక్ష 8. 30 మహమ్మద్ యూసఫ్ పాటి 8.40 ఆంగ్లమున ప్రసంగం ఎన్నికలు 8.55 వీణా సంగీతం (బి) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9 30 శ్రోతల కోరిక రికార్డులు 10-15 ముగింపు.

ఎ. పి. సి. సి. కార్యవర్గసభ్యుని రాజీనామా

సంద్యాల, డిసెంబరు 3: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యవర్గ సభ్యుడు డి. పి. సుబ్బారెడ్డిగారు సంద్యాల పట్టణ కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు గుండం వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శి జి. వి. వెంకటరెడ్డిగారలు ప్రాథమిక సభ్యత్వము సహకారాంగ్రెసులో అన్ని పదవులకు రాజీనామా యిచ్చారు. ఎ. పి. సి. సి. సభ్యులు సై. నారాయణరెడ్డి (కోయిలకుంట్ల) చేరుళ్ల శివారెడ్డిగారలు కూడా రాజీనామా ఇస్తున్నట్లు తెలుస్తున్నది

మేపోల్
గొప్ప విలువగల చిన్నసిగరెట్

అ॥ 5½ కు 10

శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకుతో తయారు చేయబడినందున పరిమాణములో చిన్నవిగా కనబడినా రుచి, సువాసనలలో మేపోల్ సాటి లేనిది. సరసమైన ధరకు నాణ్యమైన సిగరెట్లు మేపోల్ మైనర్స్.

Issued by the National Tobacco Co of India Ltd., Licensees of James Carlton, Ltd, London Cigarettes made in India

ACI MP-2To

మలేరియా మూలంగా అతడు నాశనమై పోయాడు

'పాలుడ్రిన్' పుణ్యమా అని నాకెన్నడూ మలేరియా జ్వరం రాలేదు

రోజులు తరబడిగా జ్వరం. ఏమి బాధ! పాపం, ఈ పరిస్థితిలో అతడు సర్వశక్తులను కోల్పోయి, జీవితంగురించి నిరాశ చేసుకున్నాడంటే ఆశ్చర్యపడ నవసరం లేదు. ఇంతకూ వాని నివారణకు అతడేమి చేస్తున్నాడో తెలియదే! అతడు రోజూ ఒక 'పాలుడ్రిన్' బిళ్లను సేవిస్తే, మూడు వాలుగు రోజుల లోపున సులభంగా తెలుకోగలడు 'పాలుడ్రిన్' మలేరియాను నివారిస్తుందికూడా ప్రతి ఆదివారం భోజనానంతరం ఒక 'పాలుడ్రిన్' బిళ్లను తప్పక సేవిస్తున్నాను కనుక, నాకెన్నడూ మలేరియా జ్వరం వస్తుందనే భయమేలేదు.

పాలుడ్రిన్
ట్రేడ్ మార్కు
మలేరియా నివారణకు దివ్యౌషధం
* అణాకోర బిళ్ల
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
MP-P 140 TG

Tele: "VYDEHI"

ఉత్తరదేశయాత్ర

52 రోజులు] శ్రీ హనూమాంజనేయ [45 క్షేత్రములు

పూర్ణయాత్రా స్పెషల్ ట్రయిన్ సర్వీసు కంపెనీ, కాకినాడ

ఇంజనుతో సహా పూర్తి స్పెషల్ ట్రయిన్ బయలుదేరును.

యుద్ధానంతరము దక్షిణ భారతదేశమునుండి పూర్తి యాత్రా స్పెషల్ ట్రయిన్ బయలుదేరుట కిదియే ప్రథమము.

ది 17-1-1952 సం॥ శుభముహూర్తమునందు కాకినాడనుండి బయలుదేరును.

మాఘ శుద్ధ 15 పౌర్ణమి చంద్రగ్రహణమునకు హరిద్వారమహాక్షేత్రమునందు గంగిరదీనది బ్రహ్మకుండ స్నానవలితమున్నూ, మాఘ బహుళ 30 అమావాస్య సూర్యగ్రహణమునకు కాశీ మహాక్షేత్రమునందు గంగానది మణికర్ణికా స్నానవలితమున్నూ, మహాశివరాత్రికి కాశీ క్షేత్రమునందు కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ విశాలాక్షి దర్శన ప్రాప్తియున్నూ లభించును.

ఉదయము కాశీ, రెండు పూటల భోజనములతో సహా:

2వక్లాసు టిక్కెట్టు 15 రు. 575మాత్రం; ఇంటరుక్లాసు టిక్కెట్టు 15 రు. 450మాత్రం;
3వక్లాసు టిక్కెట్టు 15 రు. 325 మాత్రం.

కాకినాడనుండి బయలుదేరి వారి, సందరీపురం, నాసిక, బొంబాయి, సూరత్, బ్రోచ, బరోడా, డాకోరు, ద్వారక, ఉజ్జయిని, ఆగ్రా, మదురా, ఢిల్లీ, హరిద్వారం, లక్నో, అయోధ్య, ప్రయాగ, అలహాబాదు, కాశీ, గయ, కలకత్తా, జగన్నాథం, సింహాచలం, గోదావరి, విజయవాడ, మద్రాసు చేరినవెంటనే యాత్ర సమాప్తమగును ఇట్టి సదవకాశము లభించుట దుస్తరము. కనుక, అలసించి ఆలశించిగమ పొందక త్వరపడి మీ సీట్లను రిజర్వుచేసుకొనుటకు ప్రయత్నింపుడు.

పూర్తి వివరములకు:
ఆర్గనైజరు, వి. కొండయ్య, కాకినాడ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.